1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు     తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 240 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 29 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 29 July 2025 PAGES : 8 PRICE : 3/-

## సింగపూర్ లో టువాస్ పోర్టును సందర్శించిన సీఎం చంద్రబాబు

- సింగపూర్ లో రెండో రోజు పర్యటన
- పలు కార్యక్రమాలతో చంద్రబాబు బిజీ
- సింగపూర్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న టువాస్ పోర్టు
- పోర్ట్ ఆఫ్ సింగపూర్ అథారిటీ రీజనల్
- సీఈఓ విన్సెంట్ తో సీఎం చంద్రబాబు భేటీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 28)

రెండో రోజు సింగపూర్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ దేశం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న టువాస్ పోర్టును సందర్శించారు. ఆసియాలోనే రెండో అతి పెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టుగా టువాస్ పోర్టును సింగపూర్ ప్రభుత్వం నిర్మిస్తోంది.

కాగా, ఏపీలో పెద్ద ఎత్తున తీర ప్రాంతం ఉందని.. తీర ప్రాంతం ఆధారంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీంట్లో భాగంగా రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధికి. పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ ప్రభుత్వం నిర్మిస్తున్న అతిపెద్ద టువాస్ పోర్టును సీఎం బృందం సందర్శించి అధ్యయనం చేసింది. టువాస్ పోర్టు సందర్శనలో భాగంగా పోర్ట్ ఆఫ్ సింగపూర్ అథారిటీ రీజనల్ సీఈఓ విన్సెంట్ తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు.

పోర్టు నిర్మాణం మొదలుకుని పోర్టు నిర్వహణ, కార్యకలాపాలు వంటి అంశాలపై టువాస్ పోర్టు అధికారులతో చంద్రబాబు బృందం చర్చించింది. పోర్టు కార్యకలాపాల నిర్వహణకు ఏఐ లాంటి సాంకేతిక అంశాలను ఏ విధంగా వినియోగిస్తున్నారనే అంశంపై ఆరా తీసిన చంద్రబాబు.. టువాస్ పోర్టులోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సుతో కూడిన ఆటోమేషన్ వ్యవస్థను పరిశీలించారు. -మిగతా 2లో

## ఆపరేషన్ సిందూర్.. 100కి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాం

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 28)

పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌ను వణికించిన 'ఆపరేషన్ సిందూర్'పై పార్లమెంటులో వాడీవేడి చర్చ మొదలైంది. ఈ సందర్భంగా -మిగతా 2లో



## వైకాపా హయాంలో దోచుకున్న సొమ్మును రికవరీ చేయాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 28)

వైకాపా హయాంలో రాష్ట్ర ఖజానా, ఆస్తులను ఆ పార్టీ నేతలు దోచుకున్నారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. మద్యం కుంభకోణంలో భారీగా అవినీతి జరిగిందని చెప్పారు. కాకినాడ జిల్లా తుని మండలం ఎస్.అన్నవరం పీఏసీఎస్ అధ్యక్ష, సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అధ్యక్షుడిగా పోలిశెట్టి రామలింగేశ్వరరావు, -మిగతా 2లో




## వేగవంతమైన ట్రాన్స్ ఫర్మేషన్ కోసం
# సింగపూర్ తో కలసి పనిచేస్తాం

### నైపుణ్యాభివృద్ధిపై రౌండ్ టేబుల్ సమావేశం
### కీలక ప్రసంగం చేసిన నారా లోకేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 28)

వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి సాంకేతిక యుగంలో సంప్రదాయ విద్యా విధానం సరిపోదని, నాలుగో పారిశ్రామిక విప్లవం కేవలం సాంకేతిక నైపుణ్యాలను మాత్రమే కాకుండా, సంక్లిష్ట సమస్యలను పరిష్కరించగల సామర్థ్యాలను కూడా కోరుకుంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సింగపూర్ లో 'నైపుణ్యాల నుంచి సామర్థ్యాలకు శ్రామికశక్తి పరివర్తనను వేగవంతం చేయడం' అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, డైనమిక్ వాతావరణంలో సవాళ్లను స్వీకరించే, నూతనన అంశాలను ఆవిష్కరించే, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం యువతకు అవసరమని ఉద్ఘాటించారు.

**ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ :** ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరణలకు కేంద్రంగా, శ్రామిక శక్తి పరివర్తనలో అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని లోకేశ్ తెలిపారు. యువతను కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా, భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలతో సిద్ధం చేస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ సాంకేతిక మార్పులకు అనుగుణంగా -మిగతా 2లో

## గతంలో ఎన్నడూ చూడని సంస్థలు ఇప్పుడు విశాఖ వైపు చూస్తున్నాయి

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూలై 28)



గతంలో ఎప్పుడూ చూడని సంస్థలు ఇప్పుడు విశాఖ వైపు చూస్తున్నాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. విశాఖపట్నం ఇప్పుడో గొప్ప ఐటీ హబ్ అని చెప్పారు. నగరంలోని కలెక్టరేట్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడారు. అంతకుముందు అధికారులతో వివిధ అంశాలపై ఆయన చర్చించారు.

"విశాఖ మెట్రో కోసం భూ సమీకరణ అంశంపై చర్చించాం. పంచ గ్రామాల సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాం. జీవో నంబర్ 296 సమస్యను నెలలో పరిష్కరిస్తాం. పదవిలో ఉన్నప్పుడు పనులు చేయలేని వారు.. ఇప్పుడు -మిగతా 2లో

## జవాబుదారీతనమే ప్రజాస్వామ్యానికి మూలస్తంభం

### ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి కట్టుబడి పనిచేయాల్సిందే
### ప్రజాప్రతినిధుల ఫిరాయింపులను రాజ్యాంగం సమ్మతించదు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 28)

ఈనాడు, అమరావతి: ప్రభుత్వ సంస్థలు, వ్యక్తులు, అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో విశ్వాసం పెంపొందించడానికి, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఇది ఎంతో దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. 'సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ' (సీఎఫ్‌డీ) ఆధ్వర్యంలో విజయవాడలోని సిద్ధార్థ అకాడమీ ఆడిటోరియంలో 'భారత రాజ్యాంగంలో జవాబుదారీతనం' అనే అంశంపై ఆదివారం నిర్వహించిన సదస్సులో జస్టిస్ నాగేశ్వరరావు ప్రసంగించారు. 'ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి కట్టుబడి ఉండాల్సిందే. ప్రజాప్రతినిధుల ఫిరాయింపులను రాజ్యాంగం సమ్మతించదు. గత పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో శాసన సభాపతుల వ్యవహారశైలిని పరిశీలిస్తున్నాను. సభ్యుల అనర్హతపై నిర్ణీత సమయంలో నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. వ్యవస్థలో జవాబుదారీతనం పెంపొందించడంలో సమాచార హక్కు చట్టం ఎంతో దోహదం చేస్తోంది. సీజేఐ కూడా ఆర్టీఐ పరిధిలోకి వస్తారు. రాజ్యాంగంలో 326వ అధికరణ ప్రకారం ఓటు ఉన్న ప్రతి పౌరుడూ ఆ హక్కు వినియోగించుకోవాలి. ఉన్నత శ్రేణి ప్రజలు ఓటు వేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరం' అని జస్టిస్ నాగేశ్వరరావు అన్నారు. 'ప్రజాస్వామ్యంలో శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు కీలకం. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారం అనేది ఓ నమ్మకం. ఆ విశ్వాసాన్ని రోజూ కాపాడుకోవాలి. శాసనవ్యవస్థ ప్రజలకు జవాబుదారీగా ఉండటం ప్రజాస్వామ్యబద్ధ పరిపాలనకు పునాదిరాయి' అని మరో అతిథి, మాజీ ఏజీ, సీనియర్ న్యాయవాది డీవీ సీతారామమూర్తి అన్నారు.

## పాక్‌కు క్లీన్‌చిట్ ఇస్తున్నారా?
### చిదంబరంపై భాజపా ఫైర్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 28)

'ఆపరేషన్ సిందూర్'పై పార్లమెంట్‌లో వాడీవేడి చర్చకు సమయం ఆసన్నమైంది. సోమవారం నుంచి ఉభయసభల్లో దీనిపై సుదీర్ఘ చర్చ జరగనుంది. దీనికి ముందు కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. పహల్గాం ఉగ్రదాడి వెనక దేశీయ ఉగ్రవాదులు ఉండొచ్చంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై భాజపా తీవ్రంగా మండిపడింది. అసలేం జరిగిందంటే.. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చిదంబరం మాట్లాడుతూ.. "పహల్గాం ఉగ్రదాడి తర్వాత జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఏం చేసిందన్నది బయటపెట్టేందుకు ప్రభుత్వం విముఖత చూపిస్తోంది. ఆ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను గుర్తించారా? వారు ఎక్కడి నుంచి వచ్చారు? -మిగతా 2లో



## థాయ్-కంబోడియా మధ్య కాల్పుల విరమణ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 28)

ఆగ్నేయాసియాలో యుద్ధమేఘాలు తొలగిపోయాయి. కొన్ని రోజులుగా సరిహద్దు ఘర్షణలో మునిగిన థాయ్‌లాండ్-కంబోడియా తక్షణమే, షరతుల్లేని కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ విషయాన్ని సోమవారం మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ప్రకటించారు. కొన్నిరోజులుగా సరిహద్దులో కాల్పులతో చెలరేగిపోతున్న థాయ్‌లాండ్-కంబోడియాలు ఎట్టకేలకు కాల్పుల విరమణ చర్చలకు అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. చర్చల కోసం సోమవారం మలేసియాలో భేటీ కావాలని ఇరుదేశాలు నిర్ణయం తీసుకున్నాయి. ఈ క్రమంలోనే సానుకూల -మిగతా 2లో



## ఏపీకి పెట్టుబడులు రాకుండా జగన్ అండ్ కో అడ్డుకుంటోంది

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 28)

ఏపీకి పెట్టుబడులు రాకుండా జగన్ అండ్ కో అడ్డుకుంటోందని.. పిల్ల సైకోల విష ప్రచారం శ్రుతి మించుతోందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు -మిగతా 2లో



## మరో 20 ఏళ్లు వైకాపా అధికారంలోకి వచ్చే అవకాశం లేదు: నాగబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 28)

జనసేన కార్యకర్తలు వైకాపా అరాచకాలపై పోరాటం చేయాలని ఎమ్మెల్సీ నాగబాబు అన్నారు. సీతంపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మరో 20 ఏళ్లు వైకాపా అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్నారు. కూటమి ప్రభుత్వం సమన్వయంతో సమర్థంగా పరిపాలిస్తోందని చెప్పారు. చిన్నచిన్న లోపాలు ఉంటే వాటిని సమన్వయ కమిటీ పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. "నేను ఉత్తరాంధ్రలోనే ఉంటాను. -మిగతా 2లో



# సింగపూర్ లో టువాస్ పోర్టును సందర్శించిన సీఎం చంద్రబాబు

అతిపెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టు నిర్మాణానికి ఎంత ఖర్చు అయింది... ఎన్ని విడతల్లో టువాస్ పోర్టు నిర్మాణం చేపడుతున్నారనే అంశాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా రూ. 1.70 లక్షల కోట్ల వ్యయంతో టువాస్ పోర్టు నిర్మాణం చేపడుతున్నట్టు పోర్టు అథారిటీ సీఈఓ విన్సెంట్ చెప్పారు. నాలుగు విడతలుగా పోర్టును నిర్మించాలని తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని విన్సెంట్ చెప్పారు.

**ఏపీ పోర్టులకు సింగపూర్ సాంకేతికత**

ఏపీలో ప్రతి 50 కిలోమీటర్ల తీర ప్రాంతంలో ఓ పోర్టు నిర్మించాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించుకుంటోంది. పోర్టుల నిర్మాణం మొదలుకుని ఆయా పోర్టుల్లో ఆపరేషన్స్, కార్గో హ్యాండ్లింగ్ తదితర అంశాల్లో ఆటోమేషన్, ఏఐ టెక్నాలజీని వినియోగించాలని ప్రభుత్వం భావిస్తోంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, పారిశ్రామిక కారిడార్లతో ఏపీని లాజిస్టిక్ హబ్ గా తీర్చిదిద్దేందుకు టువాస్ పోర్టు అనుసరిస్తున్న విధానాలు ఎంతవరకు ఉపకరిస్తాయన్న అంశంపై సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం అధ్యయనం నిర్వహించింది.

పోర్టు ఆధారిత పరిశ్రమలు, కార్యకలాపాలు నిర్వహణ వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పోర్టు అథార్టీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఏపీ పోర్టులను సింగపూర్ భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దే అవకాశాలపై సింగపూర్ అధికారులతో ముఖ్యమంత్రి బృందం సమాలోచనలు జరిపింది.

రియల్ టైమ్ కార్గో ట్రాకింగ్, గ్రీన్ పోర్టు డెవలప్మెంట్, పోర్టుల్లో అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు సమగ్రమైన ప్రణాళికలు వంటి విషయాల్లో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఏపీలోని పోర్టుల ఆధునీకరణలో సింగపూర్ మోడల్ ను అనుసరించే అంశాన్ని కూడా సీఎం, మంత్రుల బృందం అధ్యయనం చేసింది. దీంట్లో భాగంగా సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యం, టెక్నాలజీ ట్రాన్స్ఫర్, జాయింట్ వెంచర్ల ఏర్పాటు వంటి విషయాలపై పోర్టు ఆఫ్ సింగపూర్ అథారిటీ అధికారులతో సీఎం బృందం చర్చించింది. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు టువాస్ పోర్టును సందర్శించారు.

# ఆపరేషన్ సిందూర్.. 100కి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాం

రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికిపైగా ఉగ్రవాదులను మట్టుబెట్టామన్నారు. "మే 7 రాత్రి భారత బలగాలు తమ శక్తి, సామర్థ్యాలు చాటిచెప్పాయి. పీవోకే, పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపారు. మన సైనికులు ఏడు ఉగ్ర శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేశారు. కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశారు. సిందూర్ అనేది వీరత్వానికి, శౌర్యానికి ప్రతీక. ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సైన్యానికి అభినందనలు. దేశ ప్రజలను రక్షించడం మా ప్రభుత్వ బాధ్యత.

జమ్మూకశ్మీర్‌లో 'ఆపరేషన్ మహదేవ్'.. పహల్గాం దాడి ఉగ్రవాదుల హతం..?

ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ సైన్యం మనపై దాడికి దిగింది. దాయాది దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. మన సైనికులు మిసైళ్లతో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్‌లోని మిసైల్ లాంఛింగ్ స్టేషన్ ధ్వంసమైంది. శత్రువుల దాడులను భారత రక్షణ వ్యవస్థ సమర్థంగా తిప్పికొట్టింది. మన వాయుసేన పరాక్రమాన్ని ప్రపంచమంతా చూసింది. ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా సైనికులు దాడులు జరిపారు. ఉగ్ర శిబిరాల్లోకి చొచ్చుకెళ్లి మరీ ఉగ్రవాదులను హతమార్చాం. భారత దాడులను అనేక దేశాలు సమర్థించాయి. సరిహద్దులు దాటి వెళ్లడం.. ఆపరేషన్ సిందూర్ లక్ష్యం కాదు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే సంస్థలను ధ్వంసం చేయడమే మా లక్ష్యం. యుద్ధం మా లక్ష్యం కాదు.. ఉగ్రవాదులకు బుద్ధి చెప్పడమే మా విధానం.

**కాళ్ల బేరానికి వచ్చిన పాక్**

మనం చేసిన దాడులతో పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. మన త్రివిధ దళాలను తట్టుకోలేక పాక్ డీజీఎంవో వెంటనే మనకు ఫోన్ చేశారు. మాతృభూమి రక్షణలో మన సైనికుల వీరత్వం కనిపిస్తోంది. భుజ్, ఉధంపూర్ స్థావరాలకు వెళ్లి మన సైనికుల సత్తా ప్రత్యక్షంగా చూశా. సైనిక సత్తాను ప్రశ్నించడం విపక్షాలకు సరికాదు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలి.

స్నేహ హస్తం.. భారత్ గొప్పతనం

1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయీ ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయీ లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయీ చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయీ తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయాన్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరు.

## మొదటి పేజీ తరువాయి

చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి

ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటివరకు మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందుకోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. ఆ దేశానికే ఇబ్బందిగా మారుతుంది" అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

ఇటు పార్లమెంటులో ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరుగుతుండటం, అటు ఉగ్రవాదులను మట్టుబెట్టడంతో దీని గురించి గూగుల్‌లో వార్తలు ట్రెండ్ అవుతున్నాయి.

# వైకాపా హయాంలో దోచుకున్న సొమ్మును రికవరీ చేయాలి

సభ్యులుగా దారకొండ వెంకటరమణ, అనిమిరెడ్డి మల్లిబాబుతో యనమల ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

"వైకాపా హయాంలో దోచుకున్న సొమ్మును రికవరీ చేసి పేదలకు పంచాలి. ఎవరు చేసిన తప్పులకు వాళ్లే పతనమవుతారు. జగన్ కక్షతో చంద్రబాబును జైల్లో పెట్టడం వల్లే కూటమి ఏర్పడింది. వైకాపా హయాంలో అన్ని రంగాలు విధ్వంసమయ్యాయి. అప్పులు ఎవరి వల్ల పెరిగాయో చర్చకు రమ్మన్నా స్పందించడం లేదు. ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. కూటమి నేతలు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో ఎదుర్కోవాలి" అని యనమల రామకృష్ణుడు పిలుపునిచ్చారు.

# వేగవంతమైన ట్రాన్స్ ఫర్మేషన్ కోసం సింగపూర్ తో కలసి పనిచేస్తాం

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో నైపుణ్యాభివృద్ధి కోర్సులను ప్రవేశపెడుతున్నామని, సంప్రదాయ విద్యా విధానానికి స్వస్తి పలకాలని, పాఠ్యప్రణాళికలో సమూల మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. పరిశోధన, ఆవిష్కరణలు, విద్యార్థి మార్పిడి కార్యక్రమాలు, వ్యవస్థాపకతపై సింగపూర్ విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు.

**సింగపూర్ నుంచి పాఠాలు: నిరంతర అభ్యాసం మరియు నైపుణ్య విశ్వవిద్యాలయాలు**

నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడం, శ్రామిక శక్తి అభివృద్ధి, ముఖ్యంగా జీవితకాల అభ్యాస రంగంలో సింగపూర్ ప్రపంచవ్యాప్తంగా అగ్రగామిగా ఉందని లోకేశ్ ప్రశంసించారు. నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (%శ్రీఊఏ%), సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ (%ఐఏఐఐ%) వంటి సంస్థలు నిరంతర విద్య, నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాలను ప్రారంభించాయని ఆయన గుర్తు చేశారు. %శ్రీఊఏ%లో అసోసియేట్ ప్రొఫెసర్ సియా సీవ్ కీన్, %ఐఏఐఐ%లో డాక్టర్ యాప్ మీన్ షెంగ్ అభివృద్ధి చేసిన నమూనాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో జీవితకాల అభ్యాసంపై దృష్టి సారించే నైపుణ్య విశ్వవిద్యాలయాలను స్థాపించే ప్రక్రియను ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు.

**పరిశ్రమ-విద్యా సంస్థల సహకారం: నైపుణ్య అంతరాన్ని తగ్గించడం**

సింగపూర్ విద్యా వ్యవస్థ బలాల్లో పరిశ్రమ-విద్యా రంగ సహకారం ముఖ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు. సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ , సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్ వంటి సంస్థలు పరిశ్రమ అవసరాలను తమ పాఠ్యాంశాల్లో విజయవంతంగా చేర్చాయని, విద్యార్థులు విద్యాపరంగా నైపుణ్యం కలిగి ఉండటమే కాకుండా పరిశ్రమలకు సిద్ధంగా ఉండేలా తయారుచేస్తున్నాయని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు సంయుక్తంగా పాఠ్యాంశాలు, ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధన ప్రాజెక్టులను రూపొందించేలా ఇండస్ట్రీ-విద్యారంగ కన్సార్టియం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. విద్యారంగం, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించే నమూనాలను అభివృద్ధి చేయడానికి ఐఐఏ, ఐఏఊఈలతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నామని ఆయన వెల్లడించారు.

**నైపుణ్యాభివృద్ధి మిషన్ మరియు అంతర్జాతీయ భాగస్వామ్యాలు**

సింగపూర్‌లోని స్కిల్స్‌ఎస్‌జి వెంచర్స్ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిందని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఉద్భవిస్తున్న సాంకేతికతలు వంటి రంగాలలో యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నైపుణ్యాభివృద్ధి మిషన్‌ను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. తమ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి స్కిల్స్‌ఎస్‌జి వెంచర్స్ సహకారాన్ని కోరుతున్నామని లోకేశ్ ప్రకటించారు.

ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ రిజిస్ట్రార్ ఆర్. రాజారామ్, నన్యాంగ్ టెక్నాలజీ యూనివర్సిటీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సియా స్యూ, సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రదీప్ రెడ్డి, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్ చైర్ ప్రొఫెసర్ రాజేష్ ఎలర మోహన్, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ యాప్ మీన్ షెంగ్, స్కిల్ ఎస్ఎస్ జి వెంచర్స్ బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్లు చెన్, హాంగ్ సియాంగ్ పాల్గొన్నారు.

# గతంలో ఎన్నడూ చూడని సంస్థలు ఇప్పుడు విశాఖ వైపు చూస్తున్నాయి

పనికిమాలిన కబుర్లు చెబుతున్నారు. విశాఖ బీచ్ వెంబడి సీఆర్‌జడ్ సమస్యలపైనా దృష్టి సారించాం. తరతరాల నుంచి వచ్చిన భూ సమస్యలు పరిష్కరిస్తాం. భూములు ఇచ్చిన నిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తాం" అని అనగాని సత్యప్రసాద్ అన్నారు.

# పాక్‌కు క్లీన్‌చిట్ ఇస్తున్నారా?

## చిదంబరంపై భాజపా ఫైర్

అన్న ప్రశ్నలకు ఇంతవరకు సమాధానం లేదు. వారు దేశీయ ఉగ్రవాదులే కావొచ్చన్న సందేహాలూ ఉన్నాయి. అలాంటప్పుడు పాకిస్థాన్ నుంచి వచ్చారని ఎలా అనుకుంటారు? దానికి ఆధారాలున్నాయా?" అని కేంద్రాన్ని ప్రశ్నించారు.

లక్ష్మణ రేఖ దాటితే.. 'సిందూర్'పై చర్చకు ముందు రిజిజు ఆసక్తికర పోస్ట్

అంతేగాక.. పహల్గాం దాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్ ' సమయంలో భారత్ వైపు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం వెల్లడించడం లేదని చిదంబరం ఆరోపించారు. "దీనిపై ప్రశ్నిస్తే ప్రభుత్వం ఎందుకు తప్పుబడుతోంది? ప్రధాని మోదీ చాలాచోట్ల దీని గురించి ప్రసంగాలు చేస్తున్నారు. కానీ, పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడాలనుకోవడం లేదు?" అని కాంగ్రెస్ నేత దుయ్యబట్టారు. భారత్-పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణ ప్రకటన కూడా తొలుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తూ కేంద్రాన్ని విమర్శించారు.

దీంతో చిదంబరం వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై భాజపా నేత అమిత్ మాలవీయ స్పందిస్తూ గట్టిగా బదులిచ్చారు. "పాకిస్థాన్‌కు క్లీన్‌చిట్ ఇచ్చేందుకు కాంగ్రెస్ (%ఖలిదీవీజీలిరీ%) మరోసారి తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని మన భద్రతా దళాలు తిప్పికొట్టిన ప్రతిసారీ.. కాంగ్రెస్ నేతలు భారత ప్రతిపక్ష నాయకుల్లా కాకుండా ఇస్లామాబాద్ డిఫెన్స్ లాయర్లుగా మాట్లాడుతారు ఎందుకో? దేశ భద్రతకు సంబంధించిన విషయాల్లో ఎలాంటి అస్పష్టత ఉండదు. కానీ, కాంగ్రెస్ అలా ఆలోచించడం లేదు. వారు ఎల్లప్పుడూ శత్రువును రక్షించడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నారు" అని చిదంబరంపై మండిపడ్డారు.

# థాయ్-కంబోడియా మధ్య కాల్పుల విరమణ

ఫలితం వెలువడింది. సరిహద్దు వెంబడి మందుపాతర పేలిన కారణంగా ఐదుగురు థాయ్ సైనికులు గాయపడటంతో ఘర్షణ మొదలైంది. ఇరుదేశాల సైన్యాలు పరస్పరం తేలికపాటి ఆయుధాలు, శతఘ్నులు, రాకెట్లతో దాడి చేసుకున్నాయి. దీంతో కంబోడియాలోని తమ రాయబారిని ఉపసంహరించుకోవడంతోపాటు ఆ దేశ రాయబారిని థాయ్‌లాండ్ బహిష్కరించిన సంగతి తెలిసిందే. తర్వాత అవి తీవ్రరూపం దాల్చాయి. ఈ ఘర్షణలో 30 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. సుమారు రెండులక్షల మంది నిర్వాసితులు అయ్యారు. ఇక, నోబెల్ శాంతి బహుమతి అందుకోవాలని ఆశపడుతోన్న ట్రంప్ ఈ రెండుదేశాల మధ్యలోకి వచ్చారు. ఇప్పటికే పలు యుద్ధాలను తాను ఆపినట్లు ప్రకటించుకొన్నారు. తాజాగా ఇప్పుడు ఆ జాబితాలోకి థాయ్‌లాండ్ – కంబోడియా ఘర్షణ కూడా చేరింది.

# మరో 20 ఏళ్లు వైకాపా అధికారంలోకి వచ్చే అవకాశం లేదు: నాగబాబు

నెలలో ఐదు నుంచి పది రోజుల పాటు ఉత్తరాంధ్ర జనసేన కార్యకర్తలను కలుస్తాను. దామాషా ప్రకారం జనసేనకు నామినేటెడ్ పదవులు వస్తాయి. మరి కొద్దిరోజుల్లో జనసేన సభ్యత్వ నమోదు జరుగుతుంది. పెద్ద సంఖ్యలో ప్రజలను పార్టీలో చేర్చాలి" అని నాగబాబు తెలిపారు.

# ఏపీకి పెట్టుబడులు రాకుండా జగన్ అండ్ కో అడ్డుకుంటోంది

మండిపడ్డారు. ప్రముఖ కంపెనీలు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు వస్తే.. వాటిపైనా దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. రాష్ట్ర భవిష్యత్తును ఐదేళ్ల నాశనం చేసిన జగన్.. నేడూ అదే ధోరణిని అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కామ్, సిలికాన్ స్కామ్, శాండ్ స్కామ్, ల్యాండ్ స్కాములు బయట పడటంతో వైకాపా నేతలు రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తూ పూర్తిగా అవాస్తవాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. వైకాపా నేతలు తమ కుంభకోణాల బాగోతాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని దుయ్యబట్టారు.

# పాలేరుపై వంతెన, రెండు రోడ్లు మంజూరు

## ఎంపీ మాగుంట చొరవతో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద మంజూరు చేసిన ప్రభుత్వం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 28)

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి అభ్యర్థనపై, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద ఎంతో కాలంగా పెండింగులో వున్న పాలేరునదిపై హై లెవెల్ వంతెన, పెళ్లూరు నుండి కొణిజేడు ,టంగుటూరు -తాళ్ళపాలెం రోడ్డు నుండి పాకల వరకు రెండు రోడ్లు మంజూరు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని 2024 మార్చి నెలలో కోరారు. దానిపై రాష్ట్ర ప్రభుత్వ పంచాయత్ రాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ గారు 2025 జులైలో ఈ క్రింది మొత్తాలతో సదరు పనులకు పరిపాలన అనుమనుమతులు ఇచ్చినారు. పొన్నలూరు మండలం, ముప్పాళ్ళ గ్రామం వద్ద పాలేరు నదిపై హై లెవెల్ వంతెన నిర్మాణానికి రూ.27.83 కోట్లు. అదే విధంగా ఒంగోలు మండలంలో పెళ్లూరు గ్రామం నుండి కొణిజేడు గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 4.50 కోట్లు, టంగుటూరు మండలం టంగుటూరు- తాళ్ళపాలెం రోడ్డు నుండి పాకల వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 5.60 కోట్లు మంజూరు చేసింది ప్రభుత్వం. తన అభ్యర్థన మన్నించి పై మూడు పనులు మంజూరు చేసినందుకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయత్ రాజ్ శాఖ మంత్రి కె పవన్ కళ్యాణ్, సాంఘిక సంక్షేమ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు.

# మంత్రి స్వామిని కలిసి పలు సమస్యలు చర్చించిన జిల్లా బిజెపి నాయకులు

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 28)

టంగుటూరు మండలం నాయుడుపాలెంలోని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయస్వామి ని సోమవారం బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామితో పలు సమస్యల పై, ప్రస్తుత రాజకీయాల పై చర్చించారు. అనంతరం శాలువతో సత్కరించారు. చర్చించిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు కూకట్ల నాగేశ్వరరావు, డి శివాజీ యాదవ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పెరిగే లక్ష్మణ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు దామోదర్ చౌదరి పాల్గొన్నారు.



షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 29.07.25
మంగళవారం



## దత్తత కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న కలెక్టర్ మురళి

ముగ్గురు యువకులకు లెర్నింగ్ లైసెన్సులు అందజేత
జీవనోపాధికి కలెక్టర్ చేయూత
ఒక్కొక్కరికి రూ.65 వేల ఆర్థిక సహాయం ప్రకటించిన కలెక్టర్

4

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పవన్‌కళ్యాణ్ శాఖ అయితే నాకేంటి అంతా నా ఇష్టం....

- యంత్రాలతో పనులు... కూలీల పేరిట బిల్లులు డ్రా
- రాజీలేని అంశాలను మరిచిన ఉపాధి ఉద్యోగులు
- ఎంపీడీవో, ఏపీవోకి తెలిసే ఇదంతా జరిగిందా?





(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జులై 28)

*పవన్ కళ్యాణ్ శాఖ అయితే మాకేంటి మాకు కావాల్సింది అక్రమంగా సంపాదించుకోవడం. దాని కోసం ఏ శాఖలో పని అయితే మాకేముంది అన్నట్లుగా కాంట్రాక్టర్ ప్రవర్తించిన తీరు తేటతెల్లమవుతోంది. ఈ అక్రమార్కునికి ఏపిఓ, ఎంపిడిఓలు పూర్తిగా సహాయ సహకారాలు అందించినట్లు ఆధారాలను పరిశీలిస్తే స్పష్టమవుతోంది. ఓ వైపు ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు తావు లేకుండా చర్యలు చేపడతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలకు పుల్లలచెరువు మండలంలోని కాంట్రాక్టర్లు తూట్లు పొడుస్తున్నారు...ఈ విషయం పై జిల్లా స్థాయిలో ఉపాధి హామీ అధికారులు ఏ విధంగా చర్యలు చేపడతారో చూడాలి మరి...!!!*

వివరాల్లోకి వెళితే పేదలకు ఉపాధి పనులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం అక్రమార్కులకు ఉపాధి వనరుగా మారింది. ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పథకం సద్వినియోగం చేసుకోవాలని చెబుతుంది. అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఉపాధిహామీ పథకం పై ప్రత్యేక దృష్టి సారించారు. ఉపాధిహామిలో అక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదని పలు సందర్భాల్లో, సమావేశాల్లోనూ స్పష్టమైన సంకేతాలు ఇస్తూనే ఉన్నారు. కానీ అక్రమార్కులు మాత్రం వారికి ఏమి చేయాలి అనిపిస్తే అది చేసుకుంటూ పోతున్నారు. పుల్లలచెరువు మండలంలోని మురికిమల్ల గ్రామ ఆశ్రమ పాఠశాలలో ఉపాధిహామీ పథకం కింద రూఫ్ టాప్ రైన్ వాటర్ హార్వెస్టింగ్ కట్టడాల పనులు మూడు చేశారు. వాటి పని గుర్తింపు సంఖ్య 20053134, 20053135, 20053137 గల పనులకు కూలీలతో పని చేయించకుండా ఒక వ్యక్తికి కాంట్రాక్ట్ ఇచ్చి జేసిబి మిషన్‌తో పనులు చేసి ఒక్కొక్క దానికి ఏడు వేల రూపాయల చొప్పున మూడింటికి రూ.21,000 రూపాయలు బినామీ కూలీలకి డబ్బులు చెల్లించారు. డబ్బులు పూర్తిగా చెల్లించినప్పటికీ అవి అసంపూర్తిగా కట్టి తూతూ మంత్రంగా కేవలం డబ్బుల కోసం మాత్రమే వాటిని నిర్మించినట్లు తెలుస్తోంది. వాటిని అడ్డం పెట్టుకుని అధికారపార్టీకి చెందిన కాంట్రాక్టర్ ఒక్కొక్క దానికి రూ.70 వేల చొప్పున మూడు పనులకు రూ.2.10 లక్షలు చెల్లించారు. దీనిలో వేయాల్సిన 40 యంయం కంకర, 20 యంయం కంకర, ఇసుక, జల్లెడ ఇవేవీ లేకుండానే కేవలం అక్రమంగా డబ్బులు జేబులు నింపుకోవడానికి అన్నట్లు ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసి నిధులను కాజేశారు. ఇప్పటికైనా తప్పు సేసిన అధికారులపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి మరి...!!


0208002017/WC/19185020053135(Roof Top Rain Water hervesting for Government of Pra

Muster Roll No. : 24706 | Date From : 13/1/2025 Date To : 19/1/2025

Work Code : 0208002017/WC/19185020053135 | Work Name : Roof Top Rain Water hervesting

Measurement Book De
MB NO. 10561 Page N

NOTE:Rows Highlighted By Yellow Color indicat

| S.No | Name/RegNo | Caste | Village | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | Total Attendance | Wage Per Day (As per measurement) | Amount Due | Travel and living exp. | Implements / Sharpening Charge |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | mothibai(Self) AP-08-002-006-010/030372 | ST | మురికిమళ్లపెంట | A | A | P | P | P | P | P | 5 | 299.15 | 1495.75 | 0 | 0 |
| 2 | Mallikarjun naik(Self) AP-08-002-006-010/050125 | ST | మురికిమళ్లపెంట | A | A | P | A | P | P | P | 4 | 299.15 | 1196.6 | 0 | 0 |
| 3 | gurumurthi naik(Self) AP-08-002-006-010/050122 | ST | మురికిమళ్లపెంట | A | A | P | P | P | P | P | 5 | 299.15 | 1495.75 | 0 | 0 |
| 4 | Krishna Naik(Self) AP-08-002-006-010/050045 | ST | మురికిమళ్లపెంట | A | A | P | P | P | P | P | 5 | 299.15 | 1495.75 | 0 | 0 |
| 5 | Sevya Naik(Self) AP-08-002-006-010/050038 | ST | మురికిమళ్లపెంట | A | A | P | P | P | P | P | 5 | 299.15 | 1495.75 | 0 | 0 |
| Daily Attendence | | | | 0 | 0 | 5 | 4 | 5 | 5 | 5 | | | | | |

| Category Amount Paid(In Rs.) | |
|---|---|
| Amount Paid SC | 0 |
| Amount Paid ST | 7179.6 |
| Amount Paid Other | 0 |

Attendence Taken by (Signature)
Checking Done by (Signature)
Total Cas
Cash
Average

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | SEVYANAIK | | | |
| 3 | 17/06/2025 | KANDLAVATH SEVYANAIK | MR4734 | 1.93 | 1167.65 |
| 3 | 17/06/2025 | KANDLAVATH SEVYANAIK | MR4743 | 0.21 | 342.02 |
| 3 | 17/06/2025 | KANDLAVATH SEVYANAIK | MR5285 | 6.31 | 12934.87 |
| 3 | 17/06/2025 | KANDLAVATH SEVYANAIK | MR5306 | 5.99 | 599 |
| 3 | 17/06/2025 | KANDLAVATH SEVYANAIK | MR5307 | 26.71 | 2403.9 |
| | | | | 1014.49 | 221672.12 |

# అలసత్వానికి తావులేదు

ప్రజా సమస్యలపై స్పందించకుంటే అధికారుల పై చర్యలు
పీజీఆర్ఎస్‌లో వచ్చే వినతులు వెంటనే పరిష్కరించాలి
రాష్ట్రస్థాయి సర్వేలో బాపట్ల 19వ స్థానం
అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి
బాపట్ల జిల్లా కలెక్టర్ మురళి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 28)

జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ఏమాత్రం అలసత్వం చూపినా సహించబోమని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి స్పష్టంగా హెచ్చరించారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలు నేరుగా స్వికరించారు. అధికారులు తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిపత్రాన్ని తక్షణమే పరిష్కరించేలా పూర్తి బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా మొత్తం 200 వినతులు అందగా, పలు సమస్యలకు తన సమక్షంలోనే పరిష్కార సూచనలు ఇచ్చారు. మిగిలిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ స్థాయిలో పరిష్కారానికి సంబంధించిన విషయాలను రాష్ట్రానికి నివేదించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంపై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సమీక్షలో బాపట్ల జిల్లా 19వ స్థానంలో నిలవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ఇది జిల్లా అధికారుల పనితీరుకు ప్రతిబింబమని వ్యాఖ్యానించారు. ఇకపై ప్రజలతో



4

# తల్లికి వందనం పథకంలో గ్రీవెన్స్‌లు పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 28)

తల్లికి వందనం పథకంలో గ్రీవెన్స్ లను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. అభివృద్ధి సంబంధిత



4

# జిల్లాలోని బీసీ హాస్టల్లలో అడ్మిషన్లు పెంచాలి

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

మంత్రి స్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎస్ నిర్మల జ్యోతి

4



# పాఠశాలలను తనిఖీ చేసిన యంఇఓ ఇవి రంగయ్య



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జులై 28)
మండలంలోని పాఠశాలలో తనిఖీలు ఉన్నత విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని పాఠశాలన్నిటిని మండల విద్యాశాఖ అధికారులు ఇవి రంగయ్య, యు శ్రీనివాసులు తనిఖీలు చేయడం జరిగింది. మండల పరిధిలోని రాళ్లవారిపాలెం ఎస్సి ధర్మవరం వెంకట కృష్ణాపురం, జంగాలపల్లి పాఠశాల సందర్శించి విద్యార్థుల వర్క్ బుక్కులు, టెస్ట్ బుక్కులు, పాఠశాల రికార్డులు, పరిశీలించి మధ్యాహ్న భోజన పథకాలను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది.

# ఇంచార్జ్ ఎంపీడీవోగా షేక్ ఖాశిం పీరా



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జులై 28)
ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న యన్. జగదీష్ బాపట్ల శిక్షణ తరగతులకు వెళ్లినందున మండల పరిషత్ కార్యాలయంలో ప్రస్తుతం పరిపాలనధికారిగా పనిచేస్తున్న షేక్ ఖాశిం పీరాను ఇన్చార్జ్ ఎంపీడీఓగా నియమిస్తూ జడ్పీ సీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు.

# అంకమ్మ తల్లి కొలుపుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బియన్ విజయ్ కుమార్







(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జులై 28)
మద్దిపాడు మండలం ఘడియపూడి గ్రామంలో సోమవారం శ్రీ అంకమ్మ తల్లి రజకుల దేవర కొలుపుల కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు అన్నంనేని సుబ్బారావు, మండల సెక్రటరీ మందపల్లి శ్రీనివాసరావు, వడ్డింపూడి శ్రీనివాసరావు, గడ్డం రవి, దుగ్గినేని నరసింహరావు, ముప్పా రవి, నవులూరి శివకృష్ణ, కావూరి విజయ్ రాజ్, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం పథకంలో గ్రీవెన్స్‌లు పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

కార్యక్రమాలపై సోమవారం ఆమె ప్రకాశం భవనము నుంచి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తల్లికి వందనం పథకంలో ఈ–కేవైసీలను మంగళవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. హౌసింగ్ పథకంలో ప్రతివారం స్పష్టమైన పురోగతి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పలు మండలాలలో ఏ.ఈ.ఈ. పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇళ్ల నిర్మాణ పురోగతిపై ఇది ప్రభావం చూపుతున్నదని హౌసింగ్ పి.డి. శ్రీనివాస ప్రసాద్ ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనిపై ఆమె స్పందిస్తూ చురుకుగా ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఈ బాధ్యతలు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. మంగళవారం సాయంత్రంలోగా దీనికి సంబంధించిన జాబితాను తనకు పంపాలన్నారు. ఇళ్ల నిర్మాణ పురోగతిపై ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. వచ్చామా... నా పని చేసుకున్నామా... వెళ్ళామా... అనే ధోరణితో కాకుండా ప్రజలతో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ ఇతర సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని కలెక్టర్ చెప్పారు. సిబ్బంది పనితీరుతో పాటు ప్రవర్తన కూడా అత్యంత కీలకమని ఆమె ఉద్ఘాటించారు. పీ - 4 పథకంలో మార్గదర్శకులను త్వరగా గుర్తించాలని కలెక్టర్ చెప్పారు. ఇప్పటికే గుర్తించిన జాబితాలో అర్హులకు స్థానం లేనట్లయితే అలాంటి వారిని కూడా గుర్తించేందుకు గ్రామ సభలను త్వరగా నిర్వహించాలని అన్నారు. పారిశుద్ధ్యంతో పాటు ఇతర సేవలపై ఐ.వి.ఆర్.ఎస్. ద్వారా ప్రభుత్వం నేరుగా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిసు్తన్నందున ఆయా సేవల నిర్వహణలో నిర్లక్ష్యం ఎంతమాత్రమూ ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ దిశగా క్షేత్రస్థాయి సిబ్బందిపై స్థానిక అధికారులు నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ఆమె చెప్పారు. ఉపాధి హామీ పథకములో వ్యవసాయ అనుబంధ పనులు చేపట్టడానికి అధిక ప్రాధాన్యమిచ్చి వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉద్యాన పంటల సాగు, ఫారం పాండ్స్, ఫిషింగ్ పాండ్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. జిల్లాలో వ్యవసాయ పనులు ఇంకా ఊపందుకోనందున ఉపాధి పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సగటు రోజువారీ వేతనం కూడా పెరిగేలా చూడాలన్నారు. నీటి సంరక్షణ కోసం చేపట్టే పనుల ఫోటోలను తనకు పంపించడంతో పాటు సంబంధిత కేంద్ర ప్రభుత్వ వెబ్ సైట్ లో కూడా అప్లోడ్ చేయాలని అన్నారు. పల్లె పండుగ -2 లో భాగంగా ప్రభుత్వం మన జిల్లాకు 1458 క్యాటిల్ షెడ్స్ ను లక్ష్యంగా నిర్దేశించినందున వీటికి త్వరగా అనుమతులు తీసుకుని నిర్మాణ పనులు చేపట్టేలా దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ బి చిన ఓబులేసు, జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా పీ.డీ. జోసఫ్ కుమార్, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, సిపిఓ స్వరూప రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# దత్తత కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న కలెక్టర్ మురళి







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 28)
జిల్లా కలెక్టర్ దత్తతకు తీసుకున్న చెరుకుపల్లి మండలం తూర్పుపాలెం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు కోనేటి నరసింహారావు, కోనేటి చింతయ్య, ఉప్పు లక్ష్మయ్య సోమవారం బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ జె. వెంకట మురళిని కలిశారు. పీఫోర్ కార్యక్రమం కింద ఈ యువకుల భవిష్యత్‌కు బాసటగా నిలిచిన కలెక్టర్, స్వయంగా లెర్నర్ లైసెన్సులు అందజేశారు. లైసెన్సులతో పాటు జీవనోపాధి కోసం ఆటోలు కొనుగోలు చేయడాన్ని ప్రోత్సహిస్తూ ఒక్కొక్కరికి రూ.65 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. మిగిలిన మొత్తానికి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరయ్యేలా సంబంధిత శాఖలతో చర్చించి మద్దతు పొందారు. ప్రభుత్వ పాలనలో మానవీయతను ప్రదర్శించిన కలెక్టర్ మురళికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# అయినవోలు ట్రైనీ ఎస్ఐగా నరేష్ కుమార్



(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, జులై 28)
ఉమ్మడి గుంటూరు జిల్లాలో జులై 23న 53 మంది పీఎస్ఐలు శిక్షణ పూర్తి చేసుకున్నారు. వారిలో 13 మందిని పల్నాడు జిల్లాకు కేటాయించారు. వీరిలో పసుపులేటి నరేష్ కుమార్ ను నూజండ్ల మండలం అయినవోలు పోలీస్ స్టేషన్ ట్రైనీ ఎస్ఐ గా నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో నరేష్ సోమవారం ఐనఓలు ఎస్ఐ బీవీ కృష్ణారావు సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ట్రైనీ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నరేష్ సోదరుడు ఆదినారాయణ ప్రస్తుతం వినుకొండ పురపాలక సంఘం కార్యాలయంలో ఏఈ గా విధులు నిర్వహిస్తున్నారు.

# జిల్లాలోని బీసీ హాస్టల్లలో అడ్మిషన్లు పెంచాలి

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 28)
జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టల్లో అడ్మిషన్లు పెంచాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సూచించారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్ నిర్మల జ్యోతి సోమవారం నాడు తూర్పునాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి స్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంక్షేమం, హాస్టళ్లలో ప్రవేశాల పెంపు తదితర అంశాలపై మంత్రి ఆమెతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. జిల్లాలోని బీసీ హాస్టల్లలో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై దృష్టి పెట్టాలని మంత్రి డాక్టర్ స్వామి ఆమెకు సూచించారు.

# అలసత్వానికి తావులేదు



మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను ఓపికగా విని, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాబోయే సమీక్షలో జిల్లా స్థానం మెరుగుపడకపోతే, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏ ఒక్క అధికారిని కూడా ఉపేక్షించబోమని, తగిన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, ఆర్డిఓ గ్లోరియ, డిఆర్డిఏ పిడి శ్రీనివాస్‌తో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.



# ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేయాలి



## బాపట్ల జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి

## టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్స్ అందచేత

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 28)

ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేయాలని సంపూర్ణ ఆరోగ్యం తోనే చక్కగా జీవించవచ్చని బాపట్ల జిల్లా కలెక్టర్ జే.వెంకట మురళి అన్నారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని భాగమైన జిల్లా క్షయ వ్యాధి నివారణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా లోని క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పదార్థాల పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ ఒక్కొక్క కిట్స్ బాక్స్ లో కిలో కందిపప్పు కిలో రాగి పిండి కిలో గోధుమపిండి కిలో వంట నూనె 30 గుడ్లు కిలో తెల్లసెనగలు కిలో వేరుశనగపప్పు అరకేజీ మినపప్పు 1/2 కేజీ పెసరపప్పు అరకేజీ బెల్లం మరియు 100%ప్రతీ% ప్రోటీన్ పౌడర్ తో కూడిన 11 రకాల పౌష్టికాహార పదార్థాలతో కూడిన కిట్లు కలెక్టర్ క్షయ వ్యాధి గ్రస్తులకు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో 1056 మంది టీబీ వ్యాధిగ్రస్తులు చికిత్స పొందుతున్నారని వారందరికీ కలెక్టర్ రిలీఫ్ ఫండ్ నుంచి రెండు నెలలకి సరిపోయి పౌష్టికాహార కిట్లు నెలకి ఒకటి చొప్పున అందించనున్నట్లు చెప్పారు. పౌష్టికాహారంతో పాటు క్రమం తప్పకుండా మందులు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. బాపట్ల జిల్లాలోని అధికారులు, వైద్య అధికారులు, ఎన్జీవో, మహిళా సంఘాలు నిక్షయమిత్రాలుగా చేరి టిబి వ్యాధిగ్రస్తులను నెలకు రూ.700, ఆరు నెలలకు రూ.4200 విలువగల పౌష్టికాహార కిట్లు అందజేసి దత్తత తీసుకోవాలని సూచించారు. నిక్షయ మిత్ర కి సంబంధించిన బ్యాంకు ఎకౌంటు యొక్క వివరములు అకౌంట్ నేమ్ డీఎల్ఏటీవో బాపట్ల అకౌంట్ నం.003711010000133. బ్రాంచ్ అడ్రస్: బావన్నారాయణ టెంపుల్, బాపట్ల. ఐఎఫ్ఎస్సీ కోడ్:యుబీఐఎన్0800376 తెలియజేయడమైనది. ఈ సందర్భంగా జిల్లా డిఎంహెచ్వో ఎస్ విజయమ్మ మాట్లాడుతూ జిల్లా లోని 1056 క్షయ వ్యాధిగ్రస్తులకు రెండు నెలలకు సరిపడే 11 రకాల పౌష్టిక ఆహార కిట్స్ ని ఏర్పాటు చేయడంలో చొరవ చూపిన జిల్లా కలెక్టర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రభుత్వ అధికారులు, డిఎంహెచ్వో ఎస్ విజయమ్మ , డిస్టిక్ లెప్రసీ టిబి, ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ షేక్ మొహమ్మద్ సాదిక్ , జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం సిబ్బంది, బాపట్ల ట్యూబర్క్యులోసిస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఏఎంసి చైర్మన్‌గా అవకాశం కల్పించండి

## రెబ్బవరపు మాధవి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 28)

కందుకూరు నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ మహిళకు కేటాయించడం పట్ల ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి ఆధ్వర్యంలో మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన నాయకులు సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రెబ్బవరపు మాధవికి ఏఎంసి చైర్మన్‌గా అవకాశం కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలబడి , కష్టపడి పనిచేసిన వారిని అధిష్టానం గుర్తుపెట్టుకొని అవకాశాలు కల్పిస్తుందన్నారు. కందుకూరు నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పడిన తర్వాత ఎస్సీలకు కేటాయించడం ఇదే తొలిసారి కాగా అందునా మహిళలకు కేటాయించడం చూస్తుంటే చంద్రబాబు నాయుడుకు మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనంగా ఉందన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావుని కలిసిన వారిలో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అక్కిలగుంట ప్రకాశం, కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోచిపాతల ప్రసాద్, పూండ్ల పెంచలయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి గౌడపేరు ప్రసాద్‌రావు, తెలుగుయువత ఉపాధ్యక్షులు జడ రవీంద్ర బాబు, ఉలవపాడు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు రావినూతల రమేష్ బాబు, లింగసముద్రం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్లూరి ముసలయ్య, ఉలవపాడు మండల తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్, ఆలూరి ఆనందరావు , సీనియర్ నాయకులు చెరుకూరి ప్రసాదు, దారా రాజారత్నం, జడ యానాది, పందల వినయ్ కుమార్, జనసేన నాయకులు సుమన్, తదితరులు ఉన్నారు.

# పివిఆర్ హైస్కూల్ వందేళ్ల వేడుకల బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 28)

ఒంగోలులోని పివిఆర్ హైస్కూల్ వందేళ్ల వేడుకల బ్రోచర్‌ను స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆవిష్కరించారు. పాఠశాల పూర్వ విద్యార్థి అయినా పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర కలిగిన పీవీఆర్ మున్సిపల్ హై స్కూల్ శతాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్వాహక కమిటీకి సూచించారు. ఈ వేడుకల్లో తనను భాగస్వామ్యం చేయడం సంతోషంగా ఉందన్నారు. పివిఆర్ స్కూల్ దాత పేరును అందరికీ తెలిసే విధంగా పెట్టాలని సూచించారు. పాఠశాల శతాబ్ది ఉత్సవాలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ బాలికలు మంచి యూనిఫామ్‌తో కూర్చొని ఆనందంగా ఉన్నారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యార్థులకు మంచి యూనిఫామ్, పాఠశాలలో నాణ్యత కలిగిన భోజనం పెట్టిస్తున్నారని తెలిపారు. ఇందుకోసం 36 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన విషయాన్ని దామచర్ల గుర్తు చేశారు. పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ తాను ఈ పాఠశాలలో చదువుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. 6 నుండి 10వ తరగతి వరకు ఈ పాఠశాలలో చదువుకున్నట్లు చెప్పారు. శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు పూర్వ విద్యార్థిగా తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ తరతరాలకు చెందిన వారు పీవీఆర్ హై స్కూల్‌లో చదువుకోవడం చూస్తుంటే చాలా సంతోషం వేసిందన్నారు. శతాబ్ది ఉత్సవాలకు దేశ విదేశాల్లో ఉండే వారందరిని ఆహ్వానించాలని కోరారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇక్కడకు రాగానే బాల్యం విషయాలు గుర్తుకు వస్తున్నాయని తెలిపారు. తాను మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి ఎన్ టి రామారావును కలిసి తరగతి షెడ్, గదులు కట్టించిన విషయాన్ని గుర్తు చేశారు. శతాబ్ది ఉత్సవాల కమిటీ కన్వీనర్ అరిగ ప్రతాప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కార్పొరేటర్ శాండిల్య, టీడీపీ ఒంగోలు నగర అధ్యక్షుడు బండారు మదన్, బోడపాటి వెంకట్, నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి, బేతంశెట్టి హరిబాబు, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, తాతా ప్రసాద్, ఈదర సురేష్ బాబు, మాజీ ప్రధానోపాధ్యాయుడు కొప్పోలు హనుమంతరావు. తదితరులు పాల్గొన్నారు.





# టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 28)

కందుకూరు టి.ఆర్. ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ కే. నాగూర్ వలి మాట్లాడుతూ చెట్లు నరికివేత వలన పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది, దాని వలన వాతావరణ మార్పులు, జీవ వైవిధ్య నష్టం, వాతావరణ కాలుష్య సమస్యలు తలెత్తుతాయి. ఈ సమస్యలన్నింటిని ఎదుర్కొనుటకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో తమ వంతుగా చెట్లను నాటాలి మరియు వాటిని సంరక్షించాలి అని కోరారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు ఓరుగంటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణం పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. పచ్చదనాన్ని ప్రేమించాలి అని చెట్ల ద్వారా వచ్చే ఆక్సిజన్ ని ఆస్వాదించాలన్నారు. చెట్లను నాటడాన్ని మన అందరి బాధ్యతగా నిర్వహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కె హజరతయ్య, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నట్లు తెలియజేశారు.

# కనిగిరి ప్రాంత ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యం

## రూ.150 కోట్ల నిధుల కేటాయింపుకు ప్రతిపాదనలు

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 28)

కనిగిరి ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చేందుకు రామతీర్థం నుండి కనిగిరికి రూ.150 కోట్ల నిధులు కేటాయింపుకు ప్రతిపాదనలు చేయనున్నట్లు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం కనిగిరి పురపాలక సంఘం కౌన్సిల్ అత్యవసర సమావేశం కౌన్సిల్ హాలు నందు మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డులలో మౌళిక వసతులైన సిమెంట్ రోడ్లు, డ్రైనేజి కాలువలు గుర్తించి నిర్మాణం చేపట్టాలన్నారు. పులి వెంకటరెడ్డి పార్కును శుభ్రం చేయించి ప్రజలకు సౌకర్య వంతంగా ఉండేలా చూడాలని మునిసిపల్ కమీషనర్ ను ఆదేశించారు. కనిగిరి పట్టణం ప్లాస్టిక్ రహిత పట్టణంగా రూపుదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, మునిసిపల్, సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో దశల వారీగా పట్టణ అభివృద్ధి చేస్తామన్నారు. బాల్య వివాహాల రహిత, ప్లాస్టిక్ రహిత మునిసిపాలిటిగా తీర్చిదిద్దేందుకు కౌన్సిల్ సభ్యులు, మునిసిపల్ సిబ్బంది సహకరించాలని కోరారు. సమావేశంలో 75 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. తొలుత రూ. 7 లక్షలతో పునరుద్ధరించిన కౌన్సిల్ సమావేశ హాలును ఎమ్మెల్యే, చైర్మన్‌లు ప్రారంభిచారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ పి కృష్ణ మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, కౌన్సిల్, కో ఆప్షన్ సభ్యులు, ఎఈ మాధవరావు, టిపిఎస్ సువర్ణకుమార్, మునిసిపల్ సిబ్బంది ప్రదీప్, చెన్న కేశవ, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన డైట్ లెక్చరర్ మెర్సిన్ బాబు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 28)

మండలంలోని ఉప్పలపాడు మోడల్ పాఠశాల, కాటూరి వారి పాలెం లోని పార్వతీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలి టౌన్ లోని భవిత కేంద్రాన్ని సోమవారం డైట్ లెక్చరర్ పులుకూరి మెర్సిన్ బాబు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో అసెంబ్లీ నిర్వహణ అంశాలను, విద్యార్థుల హాజరు నమోదు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను ని సితంగా పరిశీలించారు. పాఠశాల సంసిద్ధత కార్యక్రమాల నిర్వహణ ను పరిశీలించి విద్యార్థులు చదవడం రాయడం ఉచ్చరణ దోషాలను పరిశీలించారు, వారికి సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనాన్ని తిని రుచి సంతృప్తి వ్యక్తం చేశారు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 నాగలక్ష్మి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకటేశ్వర్లు సుబ్రహ్మణ్యం భవిత కేంద్రం నిర్వహకురాలు కిరణ్మయి, ఆయ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్పొరేటర్లతో ఎమ్మెల్యే సమావేశం నగర అభివృద్ధి పై చర్చ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 28)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు నగర అభివృద్ధిపై కార్పొరేటర్లతో చర్చించారు. గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో టీడీపీ కార్పొరేటర్లతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. కార్పొరేషన్ కు రావాల్సిన నిధుల గురించి కూడా ఆరా తీశారు. ఇప్పటికే నగరంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి వారితో మాట్లాడారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఒక మెయిన్ రోడ్డు సెలెక్ట్ చేసుకొని దానిని పూర్తి స్థాయిలో సుందరీకరణ చేసి మిగతా ప్రాంతాలకు మోడల్ గా ఉంచాలనే విషయమై కూడా ఎమ్మెల్యే వారితో చర్చించారు. డిసెంబర్ నాటికి ఒంగోలు నగర రూపురేఖలు పూర్తి స్థాయిలో మార్చే విషయమై కూడా కార్పొరేటర్లతో చర్చించారు. మంగళవారం జరగనున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహంపై కూడా ఎమ్మెల్యే దామచర్ల చర్చించారు. ఈ సమావేశంలో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## కొండేపి సర్పంచ్ ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసిన అధికారులు



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 28)

కొండేపి సర్పంచ్ ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసిన అధికారులు కొండపి సర్పంచ్ ఉప ఎన్నికలకునోటిఫికేషన్ విడుదలైంది కొండపి పంచాయతీకిఎస్సి మహిళకు కేటాయించగా నామినేషన్ ఈనెల 30వ తారీకు నుంచి ఒకటవ తేదీ సాయంత్రం ఐదుగంటలవరకు స్వీకరిస్తారు. రెండవ తేదీపరిశీలన కాగా మూడవతేదీతిరస్కరణ గురైన వాటికి అప్పీలు ఉంటుంది. ఐదవ తేదీ మూడుగంటల లోపు ఉపసంహరించుకోవచ్చు. 10 ఒక తారీకు ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం 1.00 వరకు ఎన్నికలు జరుగుతాయని మధ్యాహ్నం రెండు గంటల నుంచి కౌంటింగ్ మొదలవుతుందని అధికారులుతెలిపారు

# బడి విలీనాలలో కూడా వివక్షత చూపిన ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి

### కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురాం



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 28)








మండలంలో నిబంధనలను తుంగలో తొక్కి బడులను దళిత వాడలకు దూరం చేసిన ఎంఈఓపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్ డిమాండ్ చేశారు. హనుమంతునిపాడు మండలంలో సోమవారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో 15 పాఠశాలలు విలీనం విషయమై జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురామ్ జిల్లా కమిటీ సభ్యులు కత్తియోబు విలీన పాఠశాలలు వున్న గ్రామాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలో కొండారెడ్డి పల్లె, రశీదుపురం, మంగంపల్లి, ముప్పాళ్ళ పాడు, కూటగుండ్ల గ్రామాల్లోని పాఠశాలలను స్థానిక పాఠశాలలోని విద్యార్థులను తల్లిదండ్రులను కలుసుకొని వారి అభిప్రాయాలను తీసుకొని అనంతరం ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ విలీనం పేరుతో బడిని దళితవాడలకు దూరం చేసే చర్యలకు హెచ్ఎం పాడు మండలంలోని ఎంఈఓ పూనుకున్నారని. దీనికి ప్రత్యక్ష ఉదాహరణే మండలం మొత్తంలో 15లో పాఠశాలలు విలీనం జరిగితే అందులో 12 దళితవాడలకు చెందిన బడులను తొలగించడమే ప్రత్యక్ష సాక్షమని వారు తెలియజేశారు. దళితులకు విద్యా ను దూరం చేయాలనే దురుద్దేశంతో, కూలీలు కష్టజీవుల పిల్లలను కష్టజీవులు గానే చూడాలని, ఒక కుట్రపూరితమైన వివక్షతను ఎంఈఓ గుర్రం పెద్దిరాజు ప్రదర్శించారని తెలిపారు. జిల్లాలో ఎక్కడలేని విధంగా ఒకే మండలంలో 15 పాఠశాలల్లో 12 పాఠశాలలు హెచ్ఎం పాడు మండలంలోని దళితవాడల పాఠశాలల విలీనం జరిగాయన్నారు. మండలంలో దళితవాడలో ఎన్ రోల్ ఎక్కువ ఉన్నప్పటికీ ఎన్ రోల్ తక్కువ ఉన్నటువంటి అగ్రవర్ణాలు నివసించే ప్రాంతాలకు పాఠశాలను తరలించటం ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ విషయమై ఎంఈఓ తో స్థానికులు కెవిపిఎస్ నాయకులు శరవాణిలో మాట్లాడగా ఆ పాఠశాలలో విలీనం ఆగబోతుందని కమిషనర్ తో మాట్లాడుతున్నామనిప్రతి ఒక్కరికి తప్పుడు సమాచారం ఇస్తూ విషయాన్ని దాటవేస్తున్నారని వారు తెలిపారు. చేసిందంతా చేసి ప్రభుత్వాలకు తప్పుడు సమాచారం తెలియజేసి బడులను దళితవాడలకు దూరం చేసి నాయకులు ప్రజలు అడగగా తప్పించుకునే ప్రయత్నాలు చేస్తాఉన్నారు. ఈ బడుల విలీన ప్రక్రియ అవకతవకలపై వెంటనే ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు తక్షణమే కోటమీ ప్రభుత్వం దళితుల పక్షాన నిలబడి దళితులకు దూరం అవుతున్న బడిని అక్కడే ఉంచాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శివ, సుధాకర్, యేసుబు, ఏసు అనీల్, కమలాకర్, గురవయ్య, మహేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో అధికారులు వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 28)

బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో అధికారులు వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై అధికారులు, బయర్లతో జిల్లా స్థాయి కమిటీ సమావేశం సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగింది. బ్లాక్ బర్లీ పొగాకును ప్రతిరోజు 325 మంది రైతుల నుంచి 650 టన్నులు తగ్గకుండా కొనుగోలు చేయాలని కలెక్టర్ చెప్పారు. గడిచిన వారంలో 1,765 టన్నులు కొనుగోలు చేసినట్లు వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 13 పొగాకు కొనుగోలు కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు పంటను సాగు చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకుని పొగాకు కంపెనీలు విస్తృతంగా కొనుగోలు ప్రక్రియలో పాల్గొనాలన్నారు. కంపెనీల నిర్ణయాలు, లక్ష్యాలు అధికంగా ఉండేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ప్రస్తుతం 24 కంపెనీలు పొగాకును కొనుగోలు చేస్తున్నాయని తెలిపారు. ఇప్పటివరకు బాపట్ల జిల్లాలో ఐటిసి కంపెనీ 3,835 మెట్రిక్ టన్నులు పొగాకును కొనుగోలు చేసిందన్నారు. అలాగే జిపిఐ కంపెనీ 3,861 మెట్రిక్ టన్నులు పొగాకును, పిటిపి కంపెనీ 1,700 మెట్రిక్ టన్నులు పొగాకును, అలయన్స్ కంపెనీ ఒక వెయ్యి మెట్రిక్ టన్నులు పొగాకును, వి ఎస్ టి కంపెనీ 900 మెట్రిక్ టన్నులు పొగాకును, మిగిలిన కంపెనీలన్నీ కలిపి మొత్తంగా 32 వేల మెట్రిక్ టన్నుల పొగాకును రైతుల నుంచి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసినట్లు వివరించారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకును 4.40 లక్షల మెట్రిక్ టన్నుల వరకు నిల్వ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ చెప్పారు. మరో 2.0 లక్షల మెట్రిక్ టన్నులు పొగాకును నిల్వ చేయడానికి పొరుగు జిల్లాలలో గోదాములను పరిశీలిస్తున్నామన్నారు. పొగాకు కొనుగోలు ప్రక్రియకు రెండు నెలలు గడువు ఇవ్వాలని కంపెనీల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆగస్టు 31వ తేదీ వరకు 2,500 మంది రైతుల నుంచి కొనుగోలు చేయడానికి షెడ్యూల్ ఇచ్చామన్నారు. బాపట్ల జిల్లాలో 13,777 మంది రైతుల పేర్లను యాప్ లో నిక్షిప్తం చేశామన్నారు. ముందుగా చిన్న, సన్న కారు రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు. నాలుగు రోజుల్లో ఆయా కొనుగోలు కేంద్రాలలో కంపెనీలు కొనుగోలు వివరాలపై నివేదిక ఇవ్వాలన్నారు. ఆయా కంపెనీలు ప్రతినిధులు కంపెనీ యజమానులతో మాట్లాడి, పొగాకు కొనుగోలు లక్ష్యాలు మరింత పెంచేలా నిర్ణయాలు ప్రకటించాలన్నారు. ఆదిశగా అధికారులు, కంపెనీల ప్రతినిధులు చర్యలు తీసుకోవాలన్నారు. పొగాకు కొనుగోలు చేసే సమయంలో అధికారులు తేమ శాతాన్ని 20 కంటే మించకుండా పరిశీలించాలన్నారు. జిల్లాలోని గోదాములు నిండగానే సమీపంలోని గోదాములకు తరలించే ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, మార్క్ ఫెడ్ డిఎం కరుణశ్రీ, ఎస్ డి సి లవన్న, పొగాకు కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# అర్జీదారుల సమస్యల పై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 28)

తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీదారుల సమస్యలపై, సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన చేసి, అర్జీదారులు సంతృప్తిచెందేలా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మీకోసం సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తోపాటు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఎస్డిసీలు వర కుమార్, శ్రీధర్ రెడ్డి, జాన్సన్, పార్ధసారథి, కుమార్‌లు హాజరై ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలకు పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి అర్జీదారులుబ సంతృప్తిచెందేలా ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా వివాహానికి ముందు ఎదుర్కొనే సవాళ్లు మరియు ఇతర సంబంధిత విషయాలపై మార్గదర్శకత్వం పొందేలా ఏర్పాటుచేసిన ప్రీ-మెరిటల్ కౌన్సెలింగ్ కేంద్రాల సేవలపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఐసిడిఎస్ పిడి సువర్ణ, తదితర అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిన నాయకుడు మంత్రి నారా లోకేష్

ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు
వలేటివారిపాలెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు
తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి
నియోజకవర్గంలో ఉన్న ఎన్ఆర్ఐలు, ధనవంతులు పీ4 లో భాగస్వాములు కావాలి
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన సభా వేదికను
ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు











(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 28)

వలేటివారిపాలెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన సభా వేదికను సోమవారం ఉదయం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా పాఠశాలలో ఈ సభా వేదిక ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల, జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఎంతోమంది బాగా కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లారని తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, యువ నాయకులు నారా లోకేష్ రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని, ఉపాధ్యాయుల బదిలీల విషయంలో రాజకీయ జోక్యం లేకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కల్పించి, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు... పాఠశాల ప్రారంభానికి ముందే విద్యార్థులకు పుస్తకాలు మరియు నోట్ బుక్స్ అందించిన ఘనత నారా లోకేష్‌కి దక్కుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీ4 విధానంలో నియోజకవర్గానికి చెందిన ఎన్నారైలు మరియు ధనవంతులు భాగస్వాములు కావాలని కోరారు.. పాఠశాలల్లో వసతుల కల్పనకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభా వేదికను నిర్మించిన దాతలు గుత్తా నరసింహం మరియు శ్రీదేవి దంపతులను ఎమ్మెల్యే హృదయపూర్వకంగా అభినందించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామస్తులు కోరిన విధంగా జిల్లా పరిషత్ స్కూల్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, వలేటి నరసింహం, ఎంపీటీసీ నరసింహం, వలేటి శ్రీధర్ నాయుడు, కాకుమాని మాల్యాద్రి, గుత్తా మహేశ్వరరావు, గుత్తా కొండయ్య, సాధు శ్రీలత తిరుపతి స్వామి, కొంకా రమేష్ మన్నం మధు,, పరిటాల శివ, గుత్తా అచ్యుత్, గుత్తా మధు యలమద మహేష్, సాధు చెన్నకేశవులు , చెరువుపల్లి సాంబయ్య, నవులూరి రాజా రమేష్, ప్రగడ శ్రీనివాసులు ఘట్టమనేని లక్ష్మీనరసింహం కాకుమాని అశోక్ మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామాయపట్నంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 28)

మండలంలోని రామాయపట్నం పంచాయతీ పరిధిలో రెడ్డిపాలెం నందు సోమవారం జరిగిన బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ తోట మల్లికార్జున్ నియోజకవర్గ ఎంప్లాయిస్ పెన్షనర్ల అధ్యక్షులు మర్లపాటి ఆదాం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మండల వైస్-ఎంపీపీ సయ్యద్ ఫజల్ స్థానిక ఎంపీటీసీ గొల్లమూరి శ్రీహరి మాజీ జడ్పిటిసి కోటు కోటిలింగం మాజీ సి హెచ్ సి బోర్డ్ సభ్యులు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, సయ్యద్ దస్తగిరి సన్నిబోయిన సుధాకర్ జంపని అనురాధ, ఆవుల చిన్న సోమయ్య ,జమ్మూ మాదవ గొల్లమూరి వెంకటేశ్వర్లు ,పులుగు శ్రీనివాసులు, ధోని మల్లికార్జున ,గొల్లమూరి జగదీష్ కుమార్, దన్యాసి కోటేశ్వరరావు ,జమ్మ మనోజ్ ,నరాల కోటయ్య, రాసాని, మునిశేఖర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

బాధితులకు తక్షణ న్యాయం అందించడమే మా లక్ష్యం
ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్
పోలీస్ గ్రీవెన్స్‌కు 84 ఫిర్యాదులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 28)

ప్రజా ఫిర్యాదులను పరిష్కారించుటకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ, పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (మీకోసం) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యల గురించి జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులుకు విన్నవించుకున్నారు. పోలీస్ అధికారులు ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అందిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, చీటింగ్, జాబ్ ఫ్రాడ్, ఎక్కువగా భూ వివాదాలు , ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయి.

ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని...

తన వ్యవసాయ పనుల నిమిత్తం పాత ట్రాక్టర్ అవసరమయ్యే పలుచోట్ల తిరుగుతూ ఉన్న సమయంలో, కడప జిల్లా, దువ్వూరు మండలానికి చెందిన ఒక వ్యక్తి తన వద్ద పాత ట్రాక్టర్ ఉందని రూ. 1,80,000 తీసుకున్నాడు. మూడు నెలలు గడిచిన తర్వాత ట్రాక్టర్ కు సంబంధించిన వ్యక్తి నాపై పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చారని, తనకు ట్రాక్టర్ లేదా డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పి మోసం చేశాడని, దర్శి మండలానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు, అదేవిధంగా తన కుమారుడికి మున్సిపాలిటీలో ఉద్యోగం, ఇల్లు ఇప్పిస్తానని చెప్పి, గిద్దలూరుకు చెందిన వ్యక్తి తన వద్ద నుంచి రూ. 5,50,000 తీసుకొని, ఉద్యోగం లేదా ఇల్లు ఇప్పించకపోగా, తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే బెదిరిస్తున్నారని, గిద్దలూరు చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డిటిసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్దన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో ఇసుక సరఫరాకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 28)

బాపట్ల జిల్లాలో ఇసుక సరఫరాకు ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానంలో భాగంగా ఐవిఆర్ఎస్‌లో ప్రజాభిప్రాయ సేకరణ పై వచ్చిన ప్రతికూలత పై జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐ విఆర్ఎస్ లో ఇసుక మీ ఇంటి వద్దకు చేర్చడంలో ధరలో మీరు సంతృప్తికరంగా ఉన్నారా అనే విషయంపై వచ్చిన ప్రతికూలత పై ఆయన కమిటీ సభ్యులను ఆరా తీశారు. ఇసుకను ఇంటికి వద్దకు చేర్చుటలో టన్నుకు ఎంత వసూలు చేస్తున్నారో సంబంధిత వివరాలను ఇసుక కొనుగోలు చేసిన వ్యక్తులతో జిల్లా కలెక్టర్ నేరుగా ఫోన్ కాల్ ద్వారా వారి అభిప్రాయమును తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ వసూలు చేస్తున్నట్లు వారు జిల్లా కలెక్టర్ వివరించారు. ఇందుకు వారు అసంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో గాజులంక బీచ్ నుండి మాత్రమే ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని, ప్రస్తుతం అక్కడ లారీలు వెళ్ళుటకు ఇబ్బందికర పరిస్థితులు ఉండటం వలన ఇతర ప్రాంతాల నుండి ఇసుకను సరఫరా చేయుటలో ధరలో మార్పు వచ్చిందని కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. గాజులలంక బీచ్ నుండి ఇసుక సరఫరాకు దారి మార్గంలో తేమ లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.గాజులంక బీచ్ లో కేవలం 20 వేల టన్నులు మాత్రమే ఇసుక నిల్వ ఉందని, ఈ ఇసుక రాబోవు 2 నెలలకు మాత్రమే సరిపోతుందని అధికారులు కలెక్టర్కు వివరించారు. ఇసుక కొరతను అధిగమించుటకు ఇతర జిల్లాల నుండి ఇసుకను బాపట్లకు తరలించి నిల్వ చేయుటకు చర్యలు తీసుకోవాలని గనుల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రీచ్ ల వద్ద ఇసుకను ప్రభుత్వం నిర్ణయించిన టన్నుల కంటే ఎక్కువ మోతాదులో లారీలలో నింపినట్లైతే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, చేతివాటం ప్రదర్శించకుండా చూడాలని, ఇసుక సరఫరా చేసే లారీలకు ఇసుక రవాణా వాహనం అని బ్యానర్లు ఉంచాలని, లారీలోని ఇసుక వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా పట్టాలు కట్టాలని, నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను సరఫరా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, గనుల శాఖ ఏడి డి.రామచంద్ర, రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 29 మందికి రూ 18.61 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే దామచర్ల

(షణ్ముఖ వెలుగు ఒంగోలు, జులై 28)

ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 29 మందికి శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు 18 లక్షల 61 వేల 598 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ ఆసుపత్రిల్లో చికిత్స చేయించుకున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందిస్తుందని తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గ పరిధిలో 240 మందికి 3 కోట్ల 65 లక్షల 75 వేల 117 రూపాయలు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించినట్లు జనార్ధన్ రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఒంగోలు నగర అధ్యక్షుడు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి వెంకట్, కామేపల్లి శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.





## బాధితుల పట్ల తక్షణమే స్పందించాలి

రికార్డులు తనిఖీ చేసిన సీఐ సోమశేఖర్





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 28)

పోలీస్ స్టేషన్ పరిసరాలు రికార్డుల తనిఖీ, స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల తక్షణమే స్పందించాలి అని కొండేపి సీఐ సోమశేఖర్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ సందర్శించి సిబ్బంది పనితీరును, పోలీస్ స్టేషన్ ఆవరణ గదులను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్కు వచ్చే ఫిర్యాదులు స్వీకరించి వారితో మర్యాదగా నడుచుకోవాలని, ప్రతి ఫిర్యాదు పై వెంటనే స్పందించి దర్యాప్తు చేయాలని, బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రాత్రిళ్లు పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వహించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనూక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## కొండపి ఇన్చార్జ్ ఎంపీడీవోగా రామకృష్ణ



(షణ్ముఖ వెలుగు, కొండపి, జులై 28)

కొండపి ఎంపీడీవో రామాంజనేయులు ఫౌండేషన్ ట్రైనింగ్ లో భాగంగా 30 రోజులు పాటు బాపట్ల జరిగే ట్రైనింగ్‌కు వెళ్లారు. ఈ నేపథ్యంలో కొండపి ఇన్చార్జ్ ఎంపీడీవోగా సూపరింటెండెంట్ ఎండి రామకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

## వాహనదారులకు చలానా



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 28)

కొండపిలోని ఎన్టీఆర్ బొమ్మ సర్కిల్ సెంటర్లో మోటర్ బైకులపై సెల్ ఫోన్ మాట్లాడుతూ వెళుతున్న వాహనదారులకు కొండపి ఎస్సై ప్రేమ్ కుమార్ చలానాలు విధించారు. అనంతరం వాహనదారులకి బండి పై పెడుతూ ఫోన్ మాట్లాడుతూ ఉంటే ప్రమాదాలు బారిన పడతారని బండిపై వెళుతూ ఫోన్ మాట్లాడితే జరిగే అనర్థాల గురించి వాహనదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రేమ్ కుమార్, ఏఎస్ఐ అంకమరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## చిన్న ఓబుల్‌రెడ్డికి పలువురు నివాళి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 28)

పొదిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి తండ్రి మీగడ చిన్న ఓబుల్ రెడ్డి ఇటీవల వయోభారంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాదాలవారిపాలెంలో సోమవారం జరిగిన పెద్ద కర్మ కార్యక్రమంలో పలువురు చిన్న ఓబుల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పొదిలి తహసిల్దార్ ఎంవి కృష్ణారెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందల నారాయణరెడ్డి సోదరుడు రామిరెడ్డి, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పొదిలి ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమాంసా, పొదిలి నగర పంచాయతీ వైసిపి అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు వరికుంట్ల అనిల్, వైసీపీ ఒంగోలు పార్లమెంటు ఇన్చార్జిలు కెవి రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు, టిడిపి, వైసిపి నాయకులు గోలమారి చెన్నారెడ్డి, జి శ్రీను, పులగొర్ల శ్రీనివాసులు, వాకా సుబ్బారెడ్డి, పోపూరి నరేష్, వేంపాటి పోలిరెడ్డి, టిడిపి, వైసిపి నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రీ మ్యారిటల్ కౌన్సెలింగ్ సెంటర్ ప్రారంభం






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 28)

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా ప్రీ మ్యారిటల్ కౌన్సెలింగ్ సెంటర్‌ను ప్రారంభించమని ప్రభుత్వం యొక్క ఉత్వరులను అనుసరించి కలెక్టర్, డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ వారైనా తమీమ్ అన్సారియా ప్రీ మ్యారిటల్ కౌన్సెలింగ్ సెంటర్ పోస్టర్ను ఆవిష్కరించి ఉన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వివాహం చేసుకోబోయే జంటలకు వివాహం తర్వాత ఎదుర్కోబోయే పరిస్థితుల గురించి,ఆర్థిక విషయాల గురించి, ఒకరినొకరు అర్థం చేసుకునే అంశాల గురించి వైవాహిక జీవితంలో ఎదుర్కోవాల్సిన సమస్యలు వాటికి పరిష్కారాలు, పిల్లల పెంపకం వంటి అంశాలను గురించి చర్చించి ఏక అభిప్రాయంకు వొచ్చే విధంగా చెయ్యటం, దీనివల్ల వివాహం అయినా తరువాత వొచ్చే ఇబ్బందులను శులభంగా పరిష్కరించుకోవచ్చు, విడాకులు తీసుకొనే జంటల సంఖ్యను తగ్గించొచ్చు, సంతోషాకరమైన కుటుంబ వ్యవస్థ ఏర్పడానికి అవకాశం ఉంటుంది, ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ సువర్ణ, డీఆర్వో, ఇతర అధికారులు, సఖీ అడ్మిన్ జ్యోతి సుప్రియ, పీఎఫ్వో గౌతమీ, లాయర్ స్పందన, సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది పాలన పై ప్రజలలో సంతోషం
# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 28)

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. వలేటివారిపాలెం మండలం వలేటివారిపాలెం పంచాయతీ ఎస్సీ కాలనీలో సోమవారం ఉదయం జరిగిన సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి గ్రామ ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. వైసిపి ఐదేళ్ల పాలల్లో జనని అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలన అందించామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని పెన్షన్ 1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పెన్షన్





4 వేలకు పెంచారని, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం అందించామని మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తున్నామని త్వరలో రైతులకు పెట్టుబడి సహాయం కింద అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నగదు జమ చేస్తామని తెలియజేశారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చినచొ వాటి సత్వర పరిష్కారాన్ని కృషి చేస్తానని గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామస్తులు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, వలేటి నరసింహం, గ్రామ సర్పంచ్ సాధు సుమలత, ఎంపీటీసీ నరసింహం, వలేటి శ్రీధర్ నాయుడు, కాకుమాని మాల్యాద్రి, గుత్తా మహేశ్వరరావు, గుత్తా కొండయ్య, తిరుపతి స్వామి, కొంకా రమేష్, మన్నం మధు, పరిటాల శివ, గుత్తా అచ్యుత్, గుత్తా మధు యలమద మహేష్, సాధు చెన్నకేశవులు, చెరువుపల్లి సాంబయ్య, నవులూరి రాజా రమేష్, ప్రగడ శ్రీనివాసులు, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, కాకుమాని అశోక్, మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై
# వైసీపీ గుడ్డు బ్యాచ్ విమర్శలు సిగ్గుచేటు

### సీఎం చంద్రబాబు వయస్సును కూడా లెక్కచేయకుండా రాష్ట్రం కోసం శ్రమిస్తున్నారు
### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు
### అట్టహాసంగా శావల్యాపురం సహకార సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 28)

ఐదేళ్లు పాలించి రాష్ట్రానికి ఒక్క కంపెనీ తేక పోగా ఉన్నవాటినీ వెళ్లగొట్టిన వైకాపా గుడ్డుబ్యా చ్ కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రాష్ట్రంలో ఏడాదిలోనే 9.30 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందా లు కుదిరి 10లక్షల ఉద్యోగాలకు బాటలు పడుతుంటే అది గుర్తించకుండా అసత్య ఆరోపణలతో ప్రభుత్వంపై బురద జల్లాలని చూడడం దారుణమని మండిపడ్డారు. కోడిగుడ్డు మీద ఈకలు పీకే వారికి పారిశ్రామిక ప్రగతి గురించి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీ ప్రతిష్టత పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సింగపూర్ వెళ్తే దానిపై వైసీపీ నేతలు విషం చిమ్ముతుండడం దుర్మార్గమన్నారు. వినుకొండ నియోజకవర్గం శావల్యాపురం సహకార సంఘం అధ్యక్షుడిగా పోట్లూరుకు చెందిన గడిపూడి విశ్వనాథం సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ హాజరయ్యారు. సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జనరిక్ మందుల దుకాణాన్ని



ప్రారంభించారు. సొసైటీ కార్యాలయం వద్ద ఇంకుడు గుంత తవ్వకం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఇక్కడ పరిశ్రమలను వెళ్ల గొట్టడమే కాదు.. రాష్ట్రంలో దోచుకున్న సంపదతో ఆఫ్రికా, దుబాయ్‌లో పరిశ్రమలు పెట్టి అక్కడ ఉద్యోగాలు ఇచ్చిన ఘనులు వైకాపా పెద్దలని మండిపడ్డారు. అదే దిక్కుమాలిన బ్యాచ్ కూటమి ప్రభుత్వం నిబంధనల ప్రకారం పరిశ్రమలకు భూకేటాయింపులపైనా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఉర్సా డేటా సెంటర్‌కు ఎకరా రూ.50 లక్షల చొప్పున, ఐటీ కార్యాలయానికి ఎకరా రూ.1 లక్షల చొప్పున భూకేటాయింపులు జరిగాయన్న జీవీ ఆ విషయంలో ఎకరా రూ.99 పైసలకే కేటాయించినట్లు గుడివాడ అమర్నాథ్ నిరూపించాలని, దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. 5ఏళ్లలో 20లక్షలమందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూట మి ప్రభుత్వం పరిశ్రమలకు రాయితీలు ఇస్తోందన్నారు. అదే సంకల్పంతో 75 ఏళ్ల వయసులో సీఎం చంద్రబాబు సింగపూర్ వెళ్లి పెట్టుబడులు, కంపెనీలు తీసుకొస్తుంటే అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడం వైకాపా నేతలకే చెల్లిందని తూర్పార బట్టారు. కూటమి ప్రభుత్వం కృషి కారణంగానే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ 19వ స్థానం నుంచి 4వ



స్థానానికి వచ్చిందని, అమర్నాథ్ లాంటి వైకాపా గుడ్డు గ్యాంగ్‌కు ఇదే సమాధానమని చురకలు వేశారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలందరూ క్షేమంగా ఉండాలన్నదే తమ ప్రాధాన్యమన్నారు. పార్టీ అధికారంలోకి ఉంటే ఆ గొడుగు కింద అంతా క్షేమంగా, ధైర్యంగా ఉండగలుగుతామని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు ఎంతో మేలు చేయవచ్చో ఇక్కడే ప్రత్యక్షంగా తాను చూశానని, 43 రకాల సేవలు అందించవచ్చని గుర్తుంచుకోవాలన్నారు. గత తెదేపా హయాంలో సహకార సంఘాలు లాభాల్లో నడిచాయని, మధ్యలో కొంత మందగించాయన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో మళ్లీ రాకెట్‌లా దూసుకెళ్లేలా పాలకవర్గాలు కృషి చేస్తాయని తెలిపారు. వ్యవసాయంలో అనేక మార్పులు రావాల్సిన అవసరం ఉందని, ఆర్థిక వనరులు పెరగాలని, ఆ వనరులు పెరగాలంటే పంటల మార్పిడి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నిశంకర శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com